పంచాయతీలో 'మేరీ గావ్ మేరా దరోహర్'

3


2
చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య

AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in

మాధవనగర్ ఆర్వోబీకి అదనపు నిధుల కోసం వినతి

అక్షరటుడే, ఇందూరు : నగర శివారులోని మాధవనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అదనపు నిధులు రూ.8.68 కోట్లు కేటాయించి పరిపాలన అనుమతులు సైతం మంజూరు చేయాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కోరారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించారని తక్షణమే మంజూరు ఉత్తర్వులను జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు.

26-1-2026 NIZAMABAD / KAMAREDDY PAGES - 3

నిజామాబాద్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, కామారెడ్డిలో జెండాకు వందనం చేస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

ఎగిరిన మువ్వన్నెల జెండా

నిజామాబాద్‌లో విద్యార్థుల ప్రదర్శన

గణతంత్ర దినోత్సవాన్ని ఉమ్మడిజిల్లాలో ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కామారెడ్డిలో అదనపు కలెక్టర్ విక్టర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయా శాఖల్లో ప్రతిభ చూపిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.
– అక్షరటుడే, నెట్‌వర్క్

నిజామాబాద్‌లో బతుకమ్మలతో చిన్నారులు

కామారెడ్డిలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో..

బాన్సువాడలో..

విద్యార్థిని సంగీత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా: ఎమ్మెల్యే పోచారం

అక్షరటుడే, బాన్సువాడ : ప్రమాదవశాత్తు ఆటోలో నుంచి కిందపడి మృతి చెందిన విద్యార్థిని సంగీత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో సోమవారం విద్యార్థిని మృతికి సంతాపం ప్రకటించారు. బాన్సువాడ మండలం బోర్లం క్యాంపు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని సంగీత ప్రమాదవశాత్తు ఆటో నుంచి జారి పడి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే పోచారం తెలిపారు. వెంటనే స్పందించిన ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందన్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం నుంచి సమాచారం అందిందన్నారు. త్వరలోనే ఈ మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేస్తామన్నారు. విద్యార్థిని మృతికి సంతాపం తెలిపిన వారిలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజు, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఉన్నారు. విద్యార్థిని సంగీత మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి మృతికి గల కారణాలపై విచారణ చేసి బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన

వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సంబంధిత ప్రిన్సిపాల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ, ఆమెపై శాఖాపరమైన చర్యలు చేపట్టేందుకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారన్నారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు చేపడతామన్నారు. విచారణ అనంతరం మరెవరైనా బాధ్యులుగా తేలితే వారిపై కూడా చర్యలు తప్పవని వెల్లడించారు.

భీమ్‌గల్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం: వేముల

అక్షరటుడే, భీమ్‌గల్ : భీమ్‌గల్ మున్సిపాలిటీపై బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్‌లోని ఆయన నివాసంలో సోమవారం భీమ్‌గల్ మున్సిపాలిటీకి చెందిన నాయకుడు వేముల భాస్కర్ తన అనుచరులు సుమారు 100 మందితో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో భీమ్‌గల్‌లో రూ. ఒక్క రూపాయి పనికూడా జరగలేదని విమర్శించారు. తాము అధికారంలో ఉన్నప్పుడు మంజూరు చేసిన 100 పడకల ఆస్పత్రి పనులను ఈ ప్రభుత్వం అటకెక్కించిందని మండిపడ్డారు. రూ.6 కోట్లతో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులకు బిల్లులు రాక నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనే 80 శాతం రోడ్లు పూర్తి చేశామని, మిగిలిన పనుల కోసం కేటాయించిన రూ. 10 కోట్లను రెండేళ్లు తొక్కిపెట్టి, ఇప్పుడు ఎన్నికల కోసం మళ్లీ శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో రూ.200 కోట్లతో భీమ్‌గల్ పట్టణాన్ని నిజామాబాద్ జిల్లా కేంద్రానికి దీటుగా అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే గుర్తు చేశారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, సీసీ రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపర్చామని వివరించారు. మిషన్ భగీరథ ద్వారా రూ. 30 కోట్లతో ఇంటింటికీ నల్లా

నీళ్లు అందించి ఆడబిడ్డల కష్టాలు తీర్చామన్నారు. తాము పునరుద్ధరించిన ఆర్టీసీ బస్ డిపోను కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ మూసివేసిందని ధ్వజమెత్తారు. 'కొందరు పదవులు అనుభవించి నా గుండె మీద తన్ని వెళ్లారు. కానీ న్యాయం, ధర్మం ఎప్పుడూ మనవైపే ఉంటుంది' అని ఆయన వ్యాఖ్యానించారు. వేముల భాస్కర్ వంటి కష్టపడే నాయకులు పార్టీలోకి రావడం శుభపరిణామమని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భీమ్‌గల్‌లో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

నగరంలోని బీజేపీ కార్యాలయంలో..

నగరంలోని పసుపు బోర్డు కార్యాలయంలో..

కామారెడ్డిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో..

బాన్సువాడలోని పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో..

ఆర్మూర్‌లో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి..

ఆర్మూర్‌లో వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో..

ఆర్మూర్ ప్రెస్‌క్లబ్‌లో..

నగరంలోని కోటగల్లి శివపార్వతి యూత్ ఆధ్వర్యంలో..

వాడవాడలా ఎగిరిన మువ్వన్నెల జెండా

గణతంత్ర దినోత్సవాన్ని ఉమ్మడి జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా త్రివర్ణపతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వీరగాథలను స్మరించుకున్నారు. అలాగే పలు పాఠశాలలో దేశభక్తి ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించారు.

– అక్షరటుడే, నెట్‌వర్క్

గాయత్రినగర్‌లోని రాధాకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో..

నగరంలోని ఇంద్రాణి స్కూల్‌లో విజేతలకు బహుమతులు..

భీమ్‌గల్ మున్సిపల్ కార్యాలయంలో..


భీమ్‌గల్ తహశీల్దార్ కార్యాలయంలో..

భీమ్‌గల్ పంచాయతీరాజ్ కార్యాలయంలో..

పోచంపాడ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో..

గాంధారి తహశీల్దార్ కార్యాలయంలో..

కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో..

లింగంపేట బీజేపీ కార్యాలయంలో..

లింగంపేట తహశీల్దార్ కార్యాలయంలో..

కామారెడ్డి బీజేపీ కార్యాలయంలో..

ముప్కాల్ పోలీస్ స్టేషన్‌లో..

నందిపేట్ మండల కేంద్రంలో..

ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో..

నగరంలోని ప్రెస్ క్లబ్‌లో..

నగరంలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో..

పోచంపాడ్ గ్రామ పంచాయతీలో..

పోచంపాడ్ గ్రామం అప్రాయి కాలనీలో..

పోతంగల్ మండల కేంద్రంలో..

నగరంలోని మెడికల్ కళాశాలలో..

బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో..

రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో..

నగరంలోని ట్రాన్స్‌కో కార్యాలయంలో..

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో..

ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో..

9వ డివిజన్‌లోని సంతోష్‌నగర్ కాలనీలో పత్తి స్వప్న శోభన్ ఆధ్వర్యంలో..

చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య

అక్షరటుడే,కోటగిరి: చెట్టుకు ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ ఘటన కోటగిరి మండలం దేవునిగుట్ట తండాలో చోటుచేసుకుంది. ఎస్సై సునీల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం నుంచి దేవునిగుట్ట తండాకు చెందిన హలావత్ రామ్‌సింగ్ (58) కనిపించడం లేదని ఆయన కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కొత్తపల్లి శివారులోని అడవిలో చెట్టుకు ఉరివేసుకుని రామ్‌సింగ్ మృతి చెందినట్లుగా గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని.. కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

లింగంపల్లి కుర్దు గ్రామంలో వారాంతపు సంత ప్రారంభం

అక్షరటుడే, లింగంపేట: లింగంపేట మండలం లింగంపల్లి కుర్దు గ్రామంలో సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వారాంతపు సంతను సర్పంచ్ ప్రత్యూష ప్రారంభించారు. లింగంపేట చుట్టూ పరిసర గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మేకల సంత, ద్విచక్ర వాహనాల సంత, కూరగాయల సంత కోసం ఏర్పాట్లు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. లింగంపేట పరిసర గ్రామాల ప్రజలు ప్రతి సోమవారం సంత కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. బైక్‌ల అంగడి లింగంపల్లి కుర్దులోనే నిర్వహించడంతో కామారెడ్డి వరకు వెళ్లే బాధలు తప్పాయన్నారు.

పెద్దబజార్ ముదిరాజ్ అధ్యక్షుడిగా బోండ్ల పెద్దులు

అక్షరటుడే, ఆర్మూర్: పట్టణంలోని పెద్ద బజార్ ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా బోండ్ల పెద్దులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోశాధికారి గజం మహేందర్, సంఘం పెద్దమనుషులుగా జక్కం శేఖర్, రమేష్, భోజన్న, మోహన్, రవి, శ్రీధర్, లింగన్న, గోపి, మురళి, ఎర్రన్న నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ గుడి కమిటీ సభ్యులు అధ్యక్షుడిగా గాజం మచ్చేందర్, ప్రసాద్, బి.గోపి, నడిపి పోశెట్టి, కుల సభ్యులు బి.సంతోష్, మందుల పోశెట్టి, రవి, నర్సయ్య, సుమన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ప్రశంసాపత్రాలు

గాంధారి పంచాయతీలో 'మేరీ గావ్ మేరా దరోహర్' కార్యక్రమం

అక్షరటుడే, గాంధారి: గాంధారి పంచాయతీ కార్యాలయంలో సోమవారం 'మేరీ గావ్ మేరా దరోహర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మమ్మాయి రేణుక యాదవ్ జెండావిష్కరణ చేశారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో 'మేరీ గావ్ మేరా దరోహర్' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సాంస్కృతిక సాంప్రదాయ ఆచారాలు, వ్యవహారాలపై చర్చించారు. ముఖ్యంగా విఠలేశ్వర్ ఆలయం చరిత్ర, విఠలేశ్వర్ గుడి నుండి పండరిపూర్ వరకు జరుగు పాదయాత్ర గురించి గ్రామస్థులు పలు విషయాలను పంచుకున్నారు. అనంతరం గ్రామ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బందారి పరమేష్, ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచ్ మమ్మాయి రేణుక, ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్, మాజీ పాక్స్ ఛైర్మన్ పెద్దబూరి సాయికుమార్, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

అక్షరటుడే, ఆర్మూర్: ఆలూర్ మండలం కేంద్రంలోని ఉన్నత పాఠశాలకు 2002-03 బ్యాచ్ విద్యార్థులు వాటర్ ప్యూరిఫైయర్ అందజేశారు. ఈ మేరకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం రూ. 75వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను పాఠశాలకు ఇచ్చారు. పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ.. తాము చదువుకున్న పాఠశాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. పాఠశాల హెచ్ఎం పూర్వ విద్యార్థుల సేవాభావాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముక్కెర విజయ్, ఎంఈవో నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను విస్తరించాలి

అక్షరటుడే, ఇందూరు: సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్‌లలో కొత్త సభ్యులను చేర్పించాలని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూరావు అన్నారు. నగర శివారులోని కమ్మ సంఘ భవనంలో లయన్స్ నిజామాబాద్ రీజియన్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ డాక్టర్ బాబూరావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నిజామాబాదు రీజియన్‌లోని లయన్స్ క్లబ్‌లు చేపట్టిన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా రీజియన్ ఛైర్మన్ ఉదయ సూర్యభగవాన్ పురస్కారాలు ప్రదానం చేశారు. పి.బసవేశ్వరరావు, సీహెచ్ ప్రకాష్‌రావ్, డీ.పెంటయ్య, నాగరాజు, వీరేశం, విజయలక్ష్మి, నర్సింహారాజు, లక్ష్మినారాయణ, శ్రీనివాస్ రెడ్డి, మర్రి ప్రవీణ్, టి.పద్మావతి, నాగేశ్వరరావు, యాదగిరి, నర్సింహారావు, భూమన్న, అవన్, చింతల గంగాదాస్, కొండ అమర్‌నాథ్, టి.ప్రవీణ్ కుమార్, కె.రామారావు పాల్గొన్నారు.